www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 285 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | కడప సిటీ**

Kadapa | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఈవీఎంల మీద అంత మోజెందుకో : తులసిరెడ్డి

వేంపల్లె, అక్టోబరు 11: అనేక రాజకీయ పార్టీలు, అనేకమంది రాజకీయ నాయకులు, మేధావులు, మెజారిటీ ప్రజలు ఈవీఎంల మీద అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉంటే ఎన్నికల కమిషన్‌కు మాత్రం ఈవీఎంల మీద అంత మోజెందుకని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్, మలేషియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, కెనెడా, ఫిన్లాండ్, ఐర్లాండ్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్‌లాంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక దేశాలన్నీ ఈవీఎంల బదులు పేపర్ బ్యాలెట్‌నే వాడుతున్నాయన్నారు. బంగ్లాదేశ్, జర్మనీ, ఫిన్లాండ్, ఐర్లాండ్, కజకిస్థాన్, నెదర్లాండ్స్ తదితర దేశాలు కొన్నాళ్లు ఈవీఎంలు వాడి తర్వాత విరమించుకొని పేపర్ బ్యాలెట్ వాడుతున్నాయన్నారు. మన దేశంలో 2004 వరకు పేపర్ బ్యాలెట్ ఉండేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పుడు కూడా పేపర్ బ్యాలెట్టే వాడతున్నామన్నారు. అద్వానీ, సుబ్రమణ్యస్వామి, రాహుల్‌గాంధీ, చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి తదితర నాయకులందరు ఏదోక సమయంలో ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసినవారే అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఈవీఎంల బదులు పేపర్ బ్యాలెట్‌లే వాడాలని సూచించారు.


రాజరాజేశ్వరీదేవి ఆలయంలో మీనాక్షీదేవి అలంకారం

నేడు విజయదశమి

కడప (కల్చరల్), అక్టోబర్ 11: చెడుపై మంచి విజయం సాధించినందుకు గుర్తుగా జరుపుకునే పండుగే విజయదశమి. ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుంచి ప్రకృతి స్వరూపుణి అయిన కనకదుర్గాదేవిని వివిధ రూపాలలో పూజించి దశమి రోజున (శనివారం) పండుగ జరుపుకుంటారు. ఇందులో భాగంగా తొమ్మిదోరోజైన శుక్రవారం వివిధ ఆలయాల్లో అమ్మవారు పలు రూపాల్లో దర్శనమిచ్చారు. కడప నగరంలోని అమ్మవారిశాల వీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరిదే అమ్మవారు వాసవీ కన్యకాపరమేశ్వరీదేవిగా ప్రజలకు దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో మీనాక్షీదేవి అలంకారంలో, భద్రావతి భావనారుషి ఆలయంలో అమ్మవారు అమ్మవారు అష్టలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బిల్టప్ సమీపాన ఉన్న విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు సిద్ధిధాత్రిదేవిగా కొలువుదీరారు. ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో గాయత్రీదేవిగా, చెన్నకేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవిగా, రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో గాయత్రీదేవిగా అమ్మవారు కరుణించారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అమ్మవారిశాలలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

కలెక్టర్, ఎస్పీ విజయదశమి శుభాకాంక్షలు

కడప (క్రైం /కలెక్టరేట్), అక్టోబరు 11: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ విజయదశమి అని, ఈ పండుగ జిల్లా ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని కలెక్టర్ లోతేటి శివశంకర్‌తో పాటు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్ ఆకాంక్షిస్తూ శుక్రవారం వేర్వేరు ప్రకటన విడుదల చేశారు. ఈ వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్నివర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.






నడివీధి గంగమ్మ ఆలయంలో..


లలిత పంచాయతన దేవాలయంలో మహిషాసుర మర్దిని అలంకారం


వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో..


పులివెందుల అంకాళమ్మ ఆలయంలో ధనలక్ష్మీదేవిగా దర్శనమిస్తున్న అంకాళమ్మ


రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి అలంకారం


విజయదుర్గాదేవి ఆలయంలో..


విజయదుర్గాదేవి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు

- సాగునీటి సంఘాలకు 16 నుంచి ఎన్నికలు
- తొమ్మిదేళ్ల తరువాత మళ్లీ..
- జిల్లాలో 206 సంఘాలకు ఎన్నికలు
- నిర్వహణకు అధికారుల కసరత్తు

‘సాగునీటి’ సమరం



(కడప-ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల వేడి తగ్గకముందే మళ్లీ ఎన్నికల హోరు మొదలు కానుంది. ఈ సారి రైతులకు చెందిన సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 16న ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది ఇప్పటికే ప్ర భుత్వం షెడ్యూలు విడుదల చేయడంతో అధికారులు ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. జిల్లాలో 206 సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. కేసీకెనాల్, మైలవరం, పీబీసీ డిస్ట్రిబ్యూటరీ కమిటీలతో పాటు ఇతర సాగునీటి వనరులకు ఎన్నికలు జరుగుతాయి.

తొమ్మిదేళ్ల తరువాత..

జిల్లాలో వివిధ సాగునీటి వనరుల ద్వారా దాదాపు 3లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసేందుకు గాను డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, ప్రాజెక్టులు, చెరువులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రపంచబ్యాంకు, జైకా నిధులు, ఉపాధి హామీ పథకం, రాష్ట్రప్రభుత్వ నిధులతో సాగునీటి వనరులకు నిధులు పుష్కలంగా వస్తాయి. చెరువుల బాగోగులను సాగునీటి సంఘాల సభ్యులకు నీటిపరంగా ఎదురయ్యే సమస్యలను ఈ కమిటీలే చూసుకుంటాయి. దీంతో ఈ సంఘాలు రైతులకు చాలా అవసరం. అయితే.. సాగునీటి సంఘాల ఎన్నికలు కూడా రాను రాను రాజకీయ రంగు పులుముకున్నాయి. 2015లో టీడీపీ హయాంలో చంద్రబాబు ప్రభుత్వంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. అనంతరం వైసీపీ ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. తిరిగి తొమ్మిదేళ్లకు మరో మారు చంద్రబాబు పాలనలోనే సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనుండటం విశేషం. జిల్లాలో 112 మైనర్, 16 మీడియం, మేజరు పరిధిలో 78 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

సాగునీటి సంఘాల ఎన్నికలు ఈనెల 16 నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే సర్వం సిద్ధం చేసింది. సాగునీటి సంఘాలకు సంబంధించి ఆయకట్టు రైతులే ఓటర్లుగా ఉంటారు. ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీకి సంబంధించి కేసీకెనాల్, మైలవరం, పీబీసీ కమిటీకి ఈనెల 30 నుంచి వచ్చే నెల 15వరకు ఎన్నికలు జరుగుతాయి. తరువాత ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు ఉంటాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో మెజార్టీ చైర్మన్ల పదవులు టీడీపీ వారికి దక్కుతాయని అంటున్నారు. అధికారపార్టీ వారు కమిటీలో ఉంటే ప్రాజెక్టులకు, చెరువులకు నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. ఈ ఎన్నికల ద్వారా పలువురు కూటమి సభ్యులకు పదవులు వస్తాయి.



వారు ఇచ్చిందే విత్తనం.. వారు ఇచ్చినవే ఎరువులు మందులు.. ఇదీ జిల్లాలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో పరిస్థితి. జిల్లాలో 80 శాతం ఫెర్టిలైజర్ దుకాణాలను లైసెన్సు పొందిన వ్యక్తులు కాకుండా మరొకరు నడిపిస్తున్నట్లు సమాచారం. కనీస అర్హత లేకపోయినా ఎరువుల శాస్త్రీయ నామాలు తెలియకున్నా.. ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా రైతులకు విక్రయిస్తున్నారు.

లైసెన్స్ ఒకరిది.. అమ్మేది మరొకరు

- ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో ఇష్టారాజ్యం
- టెక్నికల్ పర్సన్ లేకుండానే అమ్మకాలు...?

కడప (రూరల్), అక్టోబర్ 11: పట్టణాలతో పాటు, గ్రామాల్లోను విరివిగా ఫెర్టిలైజర్ దుకాణాలు వెలుస్తున్నాయి. బీఎస్సీ అగ్రికల్చర్, రసాయనశాస్త్రంలో డిగ్రీ చేసిన వారికి ఫెర్టిలైజర్ దుకాణం లైసెన్సు ఇస్తారు. లైసెన్సు పొందితే డీలర్‌గా ఎరువులు, విత్తనాలు, ఇతర రసాయన మందుల దుకాణాల నిర్వహణకు అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులు అమ్మాలంటే తప్పనిసరిగా ఎవరి సర్టిఫికెట్ ద్వారా లైసెన్సు పొందారో వారే టెక్నికల్ పర్సన్‌గా దుకాణంలో ఉండాలి. దుకాణాల తనిఖీ సమయంలో టెక్నికల్ పర్సన్ లేకుండా విక్రయాలు జరిపితే 6ఎ యాక్టు కింద కేసు నమోదు చేయవచ్చు. అయితే జిల్లాలోని 80 నుంచి 90 శాతం దుకాణాల్లో టెక్నికల్ పర్సన్ లేకుండానే విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. సర్టిఫికెట్ కలిగిన వ్యక్తులు ఎక్కడో ఉంటారు. ఇక్కడ కనీసం పదో తరగతి పాస్ కాని వారు కూడా దుకాణాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో ఆయా కంపెనీల సేల్స్ మేనేజర్లు, సిబ్బంది చెప్పిన మందులను రైతులకు అంటగడుతున్నారు. పంటలపై మందుల ప్రభావం ఏ విధంగా ఉంటుంది...? ఎలాంటి వాతావరణంలో, ఏ రకం నేలల్లో ఏ మందులు వాడాలి అనే విషయాలపై వీరికి అవగాహన ఉండదు. అయినా వ్యవసాయ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

శిక్షణ, అవగాహన కరువు

జిల్లాలో 347 ఫెర్టిలైజర్ దుకాణాలు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. టెక్నికల్ పర్సన్ లేకుండా, అర్హులైన వ్యక్తులు లేకుండా దుకాణాలు నిర్వహించరాదు. దీంతో పాటు ప్రతీ డీలర్‌కు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ టూర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ఆఫ్ ఇన్‌పుట్(డీఏఈఎస్‌ఐ) కింద శాస్త్రవేత్తలు, రిటైర్డు వ్యవసాయ అధికారులతో 48 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. అనంతరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే సర్టిఫికెట్ అందజేస్తారు. ఈ శిక్షణ తరగతులు నామమాత్రం కాగా.. కొందరు శిక్షణకు హాజరు కాకుండానే సర్టిఫికెట్ పొందుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో వేల రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం. వెరసి దుకాణదారులు ఇష్టానుసారంగా విత్తనాలు, ఎరువులు విక్రయాలు సాగిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

రశీదులు ఇవ్వడం లేదు

దుకాణాల ముందు విత్తన, ఎరువుల స్టాక్ బోర్డులు ఏర్పాటుచేయడం లేదు. ఏ మందు అమ్మినా తయారీ, ఎక్స్‌పైరీ తేదీ, కంపెనీ, బ్యాడ్జి నెంబర్ తదితర వివరాలతో డీలర్ పేరుతో ఉన్న రశీదు అందించాల్సి ఉంటుంది. అయితే చాలా దుకాణాల్లో తెల్లకాగితంపై రైతు పేరు, కొనుగోలుచేసిన తేదీ, ధర వేసి ఇస్తున్నట్లు విమర్శలున్నాయి. రైతులకు తెలియనితనాన్ని ఆసరాగా చేసుకుని కంపెనీల ఆఫర్లకు ఆశపడి ఇష్టానుసారం విత్తనాలు, ఎరువులు కట్టబెడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పైగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో పెస్టిసైడ్స్‌పై అవగాహన సదస్సులు లేకపోవడంతో రసాయనిక శాస్త్రీయ నామాలు, వాటి ప్రభావం, వినియోగం తెలియకపోయినా విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం.

ఇష్టానుసారం అమ్మడానికి వీలులేదు..

జిల్లాలో ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో ఇష్టానుసారం గా విక్రయాలు సాగించడానికి వీలు లేదు. లైసె న్సు పొందిన వారే దుకాణాలను నిర్వహించా లి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, విక్రయాలు సాగించినా చర్యలు తీసుకుంటాం. డీలర్లతో సమావేశాలు నిర్వహించి వారి బాధ్యతలను తెలియజేస్తున్నాం.

- ఎ.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి

మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ

- 139 షాపులకు 3,235 దరఖాస్తులు

కడప, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నిర్వహించిన లిక్కర్ పాలసీ మందుబాబుల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారింది. కేవలం అక్రమార్జన కోసమే మద్యం పాలసీని మార్చారనే ఆరోపణలు వచ్చాయి. జగన్ హయాంలో రకరకాల మద్యం బ్రాండ్లు దర్శనమిచ్చేవి. ఇవి తాగితే జనం ఆరోగ్యం అంతే అని పేరు వచ్చింది. జగన్ ప్రభుత్వం ఇంటిదారి పట్టి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. కొత్త మద్యం దుకాణాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బ్రాందీ షాపులకు టెండర్లు పిలిచింది. వైఎస్సార్ కడప జిల్లాలో 139 బ్రాందీ షాపులను ప్రైవేటుకు ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తే శుక్రవారం రాత్రి 11.30 గంటలకు 3,235 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా పెరగవచ్చు. అయితే కూటమి నేతల హెచ్చరికల కారణంగా జిల్లాలో మద్యం దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. కొందరి కారణంగా అనుకున్న సంఖ్యలో దరఖాస్తులు రాలేదు. జిల్లాలోనే కమలాపురం నియోజకవర్గంలో చాలా తక్కువ దరఖాస్తులు వచ్చాయి. కడప ఎక్సైజ్ పరిధిలో 30షాపులకు గాను 717 దరఖాస్తులు వచ్చాయి. పులివెందులలో 16షాపులకు 199, జమ్మలమడుగులో 14కు 140, ఎర్రగుంట్లలో 14కు 245, మైదుకూరులో 16కు 188, ప్రొద్దుటూరులో 19కి 632, సిద్దవటంలో 8కి 108, ముద్దనూరులో 7కు 122, బద్వేలులో 17 షాపులకు 343 దరఖాస్తులు వచ్చాయి. ఇవన్నీ రాత్రి 10గంటలలోపే. ఈ దరఖాస్తులు ఇంకా పెరిగే అవకాశం ఉంది. కాగా.. రాత్రి 10 గంటల వరకు వచ్చిన 3,235 దరఖాస్తులకు ఫీజు రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.65 కోట్ల ఆదాయం వచ్చింది.

ముర్డేశ్వర్ వరకు వీక్లీ రైలు పొడిగింపు

కడప (ఎడ్యుకేషన్), అక్టోబరు 11: కాచిగూడ-మంగుళూరు మధ్య నడిచే వీక్లీ ఎక్స్‌ప్రెస్ (12789/ 12790) రైలును ముర్డేశ్వర్ వరకు పొడిగించినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్ధన్ తెలిపారు. ఈ నెల 11 నుంచి ఈ రైలు కొనసాగుతుందన్నారు. ఈ రైలుకు కడప, ఎర్రగుంట్లలో స్టాపింగ్ ఉందన్నారు. కాచిగూడలో ప్రతి మంగళ, శుక్రవారం ఉదయం 6.05గంటలకు బయలుదేరి అదేరోజు ఎర్రగుంట్లకు మధ్యాహ్నం 1.50కి కడపకు 2.25కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు మంగుళూరుకు మరుసటిరోజు ఉదయం 9.30కు ముర్డేశ్వర్‌కు మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో ముర్డేశ్వర్‌లో ప్రతి బుధ, శనివారాల్లో మధ్యాహ్నం 3.35కు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం కడపకు 1.50, ఎర్రగుంట్ల 2.30కి, అదే రోజు రాత్రి 11.45గంటలకు కాచిగూడ చేరుకుంటుందన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఆర్డీఓ

పులివెందుల టౌన్, అక్టోబరు 10 : అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆర్డీఓ గణేశ్‌భాను అన్నపూర్ణ ప్రత్యూష అన్నారు. గురువారం ఎర్రగుడిపల్లెలో ఆర్డీఓ నగరోదయం కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని ఎర్రగుడిపల్లెలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం ప్రవేశపెట్టామన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. పులివెందులను ఆదర్శ మున్సిపాలిటీగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనరు రాముడు, తహసీల్దారు మహ్మద్ నజీర్సి, సీడీపీఓ శ్రీలత పాల్గొన్నారు.



నగరోదయంలో సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓ

పెండింగ్ బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి

కడప (ఎడ్యుకేషన్), అక్టోబరు 11 : రాష్ట్ర ప్రభుత్వం పెండింగు బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరం ఏపీటీఎఫ్ అమరావతి కార్యాలయంలో రాష్ట్ర సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీవీ ప్రసాద్ మాట్లాడుతూ పీఎఫ్ బకాయిలు సకాలంలో జమకాకపోవడంతో వడ్డీ నష్టపోతున్నామన్నారు. సీపీఎస్ నగదు బకాయిలు చెల్లింపులో జాప్యం జరుగుతున్నా వేతనాల్లో సీపీఎస్ తగ్గింపు లు ఆగలేదన్నారు. 2023-24 సీపీఎస్ మ్యాచింగ్ గ్రాం టును వెంటనే ప్రాన్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్రకార్యదర్శి రాధాక్రిష్ణ, కడప అన్నమయ్య జిల్లాల నాయకులు ఈశ్వర్‌చంద్ర, ఉమాకాంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అమరావతి నాయకులు వీరప్రసాద్, పద్మజ, చంద్రశేఖర్ రెడ్డి, రాజగోపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీవీ ప్రసాద్

సమగ్ర విచారణ జరిపించాలి : డీవైఎఫ్ఐ

కడప (నాగరాజుపేట), అక్టోబరు 11 : కడప జిల్లా ఆర్‌జేడీ రవిపై వస్తున్న అవినీతి ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. కడపలో శుక్రవారం ఆర్టీసీ బస్టాండు వద్ద గల జిల్లాకార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనాల మాట్లాడుతూ కడప ఇంటర్మీడియట్ ఆర్‌జేడీగా ఉన్న రవిపై అవినీతి ఆరోపణలు వస్తునే ఉన్నాయన్నారు. అయితే ఆయన అధికార బలంతో మేనేజ్ చేసుకుంటూ వచ్చారన్నారు. ఈయన ఆర్ఐఓగా ఉన్న సమయంలో ప్రైవేటు కళాశాలకు తోడ్పడ్డారన్నారు. అధికారులు ఒక కమిటీ వేసి ఆర్‌జేడీ రవిపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సామవేశంలో నగర కన్వీనరు విజయ్, నాయుడు, వంశి పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు: ఆర్‌జేడీ రవి

కడప (ఎడ్యుకేషన్), అక్టోబరు 11: పని సర్దుబాటులో అవినీతి జరిగినట్లు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆర్‌జేడీ రవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ కమిషనరు ఆదేశాల మేరకు డీపీసీ కమిటీ తీర్మానంతో సర్దుబాటు చేశారన్నారు. ఇవి పారదర్శకంగా జరిగాయన్నారు. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయన్నారు.

'నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం వద్దు'

కడప(కలెక్టరేట్), అక్టోబరు 11: బీజేపీ సర్కారు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఇండియన్ యూత్ కాంగ్రెస్ ముద్రించిన పోస్టర్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధి మార్గాలు లేక యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీయాదవ్, శివప్రసాద్, గంధం సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో పందుల బెడద

● పందుల స్వైరవిహారంతో భయాందోళన ● పట్టించుకోని అధికారులు ● ఇబ్బందుల్లో ప్రజలు

సీకేదిన్నె, అక్టోబరు 11: చింతకొమ్మదిన్నె మండలం మామిళ్లపల్లె పంచాయతీ కడప కార్పొరేషన్‌లో విలీనమైన 16వ డివిజన్ ఇందిరానగర్‌లో పందుల బెడద అధికమై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరానగర్‌లో పందులు అధికమై వీధుల వెంబడి యథేచ్ఛగా సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పందుల వల్ల ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు చిన్నపిల్లలపై దాడిచేసి గాయపరిచిన ఘటనలు అనేకం ఉన్నప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తునానరే తప్ప శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదు. దీంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. దీనికితోడు రోడ్లను సైతం కొన్ని చోట్ల తవ్వి వదిలివేయడంతో వర్షం వస్తే నీరు రోడ్లపై నిలిచి ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్త ఎక్కడికక్కడే కుప్పలు కుప్పలుగా ఉండటంతో పందులకు నిలయంగా మారి అటు మురుగుకాలువలు, చెత్త దుర్వాసనను ప్రజలు భరించలేక వ్యాధుల భారిన పడుతున్నారు. అధికారులు స్పందించి ఇందిరానగర్ ప్రజలకు చెత్త, పందుల సమస్యల నుంచి విముక్తి కల్పించాలని పలువురు కోరుతున్నారు.



ఇందిరానగర్‌లో సంచరిస్తున్న పందులు

పందుల సమస్య అధికంగా ఉంది

ఇందిరానగర్‌లో పందుల సమస్య అధికంగా ఉంది. దీంతో దుర్వాసన వెదజల్లడంతోపాటు చిన్నపిల్లలు, వృద్ధులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. పందుల సమస్యను నివారించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి. చెత్తకూడా ఎక్కడ పడితే అక్కడ పడవేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.

\- రవికుమార్, ఇందిరానగర్‌వాసి



శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, అక్టోబరు 11: పులివెందుల లోని శిల్పారామం, ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్‌లో దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు, దుర్గామాతకు పూజలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షణలో శిల్పారామంలో మదనపల్లెకి చెందిన నూ ర్యడ్యాన్స్ అకాడమీ బృందం శాస్త్రీయ, జానపద, సిని మా పాటలకు నృత్యం చేశారు. ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో పులివెందులకి చెందిన యువరాజా డ్యాన్సింగ్ స్కూల్ బృందం నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం ఎమ్మెలల్సీ రామగోపాల్‌రెడ్డిని శిల్పారామం ఏఓ సుధాకర్ శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, శిల్పారామం, లేక్ ఫ్రంట్ సిబ్బంది పాల్గొన్నారు.



శిల్పారామంలో మహిషాసురమర్దిని వేషధారణతో సూర్య డ్యాన్స్ బృందం నృత్యం



ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో నృత్యం చేస్తున్న యువరాజా డ్యాన్సింగ్ బృందం

ఫారెస్టు భూముల్లో ఇసుక రవాణాపై చర్యలు

12 ఎడ్ల బండ్లను పట్టుకున్న ఫారెస్టు అధికారులు

ప్రొద్దుటూరు అక్టోబరు 11: ప్రొద్దుటూరు పారెస్టు భూముల్లో ఇసుకను ఎడ్ల బండ్లలో అక్రమంగా రవాణా చేయడంపై ఫారెస్టు అధికారులు చర్యలకు దిగారు. శుక్రవారం ఫారెస్టు భూముల నుంచి ఇసుక రవాణా చేస్తున్న 12 ఎడ్లబండ్లను ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ హేమాంజలి, డీఆర్‌ఓ లక్ష్మీకుమారి పట్టుకున్నారు. ఎడ్లబండ్లయినా, ట్రాక్టర్లలోనైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. బండ్ల య జమానులకు రూ.30 వేలు జరిమానా విధించారు. మళ్లీపట్టుపడితే జరిమానా విధిస్తూ బండ్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అమ్మవారిశాలలో సుగవాసి పూజలు

రాజంపేట, అక్టోబరు 11 : రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాలలో కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం రాజంపేట నియోజకవర్గ టీ డీపీ ఇన్‌చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యం పూజలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్య వైశ్య నాయకులను కలిసి సుగవాసి చర్చించారు. ఈ సందర్భంగా సుగవాసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని తరలించాలన్నారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలం

పులివెందుల టౌన్ , అక్టోబరు 10 : నిత్యావసర ధరలను తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప తెలిపారు. వైసీపీ నాయకులు పులివెందుల మార్కెట్ వద్ద నిరసన తెలిపారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

గాలివీడు, అక్టోబరు11: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అతేనా, ప్రేరణ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ సర్వలత తెలిపారు. వారు శుక్ర వారం మండలంలోని తూముకుంట పంచాయతీలో అంతర్జాతీయ బా లికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియ జేశారు. సమాజాభివృద్ధిలో వీరి పాత్ర అత్యంత కీలకమని అందుకే తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బాలికలు ఆరోగ్యానికి వ్యక్తిగత సంరక్షణకు ప్రాధాన్యతను ఇవ్వాలని తెలి పారు. అనంతరం బాలికలకు వివిధ అంశాల్లో క్రీడలను నిర్వహించి వారందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మమత తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడా స్ఫూర్తి ఉండాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 11 : మండల పరిధిలోని మంగంపేట గ్రామ పంచాయతీ పరి ధిలో మంగంపేట యూత్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థిరత్వాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తాయని అన్నారు. అలాగే క్రీడా కోటాలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో 26 జట్లు పోటీ పడుతున్నాయి. టీడీపీ సీనియర్ నాయకులు కల్లా చలపతి, యువ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి, విశాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, లావులూరు చరణ్, మంగంపేట సర్పంచ్ సుధాకర్, గ్రామ యూత్, ప్రజలు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

రాయచోటిటౌన్, అక్టోబరు 11: అన్నమయ్య జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ జేఏసీ జనరల్ సెక్రటరీ కేఎస్ఎస్ ప్రసాద్‌కు యూటీఎఫ్ అన్నమ య్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్ వినతిపత్రం అందజేశారు. కడపజిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కడప జిల్లా కార్యలయానికి విచ్చేసిన ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 51 ప్రకారం డీఏ అరియర్స్ బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లో తయారీకి మరల అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ఆర్థికశాఖ, ఖజానాఖాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లా లని కోరారు. అలాగే 2023-24 సంవత్సరాల్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహించిన జవాబు పత్రాల మూల్యాంకనం చేసిన వారికి రెమ్యున రేషన్ జిల్లా విద్యాశాఖ అధికారులు నేటికీ చెల్లించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యలను విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకె ళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగంపేట సమస్యలపై సీపీవోకు వినతి

ఓబులవారిపల్లె, అక్టోబరు 11:సమస్యలను తీర్చాలంటూ మంగం పల్లి కార్మిక సంఘాల నాయకులు సీహెచ్ చంద్రశేఖర్, ఆర్.,వెంకటేశ్ సీపీవో గోపీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగంపేట పరిధిలోని అయ్యపురెడ్డిపల్లెలో 2012లో నిర్వాసితులైన వారికి నేటికీ ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు.ఈ విషయం ఏపీఎండీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తామని సీపీవో తెలిపారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ

చిట్వేలి, అక్టోబరు 11 : దసరా పండుగను పురస్కరించుకుని చిట్వేలి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఉపసర్పంచ్ ఉమామహే శ్వర్‌రెడ్డి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి బట్టలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ సిబ్బంది శివ, వెంకటేష్, నరసింహా, మస్తానయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్స్ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 11: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో కృత్తివెంటి పేర్రాజుపంతులు క్రీడా ప్రాంగణలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల సబ్‌జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం బాలికలు, బాలుర విభాగాల్లో వివిధ జిల్లాల జట్లు తలపడ్డాయి. బాలికల విభాగంలో చిత్తూరు, కడప జట్ల మధ్య జరిగిన పోటీలో చిత్తూరు, విశాఖపట్టణం, గుంటూరు మధ్య జరిగిన పోటీలో గుంటూరు, పశ్చిమగోదావరి, కడప జిల్లా జట్ల మధ్య జరిగిన పోరులో పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం జట్ల మధ్య జరిగిన పోటీలో కృష్ణా, తూర్పుగోదావరి, చిత్తూరు జట్ల మధ్య జరిగిన పోరులో తూర్పుగోదావరి జట్టు విజయం సాధించాయి. బాలుర విభాగంలో గుంటూరు, కడప జట్లు తలపడగా గుంటూరు, చిత్తూరు, విశాఖపట్టణం జట్ల మధ్య జరిగిన పోటీలో విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లా జట్ల మధ్య జరిగిన పోరులో తూర్పుగోదావరి, అనంతపురం, కృష్ణా జట్ల మధ్య జరిగిన పోటీలో అనంతపురం, తూర్పుగోదావరి, గుంటూరు జట్ల మధ్య జరిగిన పోటీలో తూర్పుగోదావరి విజయం సాధించాయి. పోటీలను బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ అధ్యక్షుడు చెంగల్రాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తదితరులు పర్యవేక్షించారు.

16 షాపులు... 399 దరఖాస్తులు

● ఐదు మండలాల్లో రూ.7.98 కోట్లు ఆదాయం



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ

పులివెందుల టౌన్, అక్టోబరు 11: పులివెందుల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 16 షాపులకు 399 దరఖాస్తులు ద్వారా రూ.7.98 కోట్లు ఆదాయం సమకూరిందని పులివెందుల ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. పులివెందుల ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల సర్కిల్ పరిధిలో ఐదు మండలాలకు 16షాపులు కేటాయించగా శుక్రవారం సాయంత్రానికి గడువు ముగియడంతో 399 దరఖాస్తులు అందాయన్నారు. పులివెందుల 185, వేంపల్లె 145, వేముల 20, లింగాల 31, చక్రాయపేట 28 షాపులకు అనుమతించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు చివరిరోజు పోటాపోటీగా తక్కువ ఉన్న దుకాణాలపై ఆశావహులు దృష్టి సారించి పోటాపోటీగా దరఖాస్తుల అందించారు. సిండికేట్ల విషయంలో నే తలపైవస్తున్న ఆరోపణలకు ఆయా పార్టీల అధిష్ఠానాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గడిచిన మూడరోజుల్లో గ ణ నీయ సంఖ్యలో దరఖాస్తులువచ్చాయి. తొలుత కొన్ని షాపుల విషయంలో వేరేవారు ఎవరూ దరఖాస్తు చేయవద్దని నేతలు చెప్పినా వాటిపై అటు అధినేతలు కన్నెర్ర చేయడంతో అలాంటి వారు దాదాపుగా వెనక్కి తగ్గారు. మరో వైపు ఆశావహులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టడంతో చెప్పుకోదగ్గ స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. 14న సోమవారం జడ్పీ ఆవరణంలో డ్రాతీస్తారు. ఈ మేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

థియేటర్ వివాదం - కేసుల మయం

తలదూర్చిన రాజకీయం ● తలలు పట్టుకుంటున్న పోలీసులు ● గంగిరెడ్డిని విచారించిన వైనం

● ఎక్స్‌కవేటర్, హిటాచి సీజ్ ● పలువురిపై మూడు రకాల కేసులు నమోదు





వివాదాస్పద సినిమా థియేటర్ ప్రహరీని కూల్చివేసిన దృశ్యం.. పోలీసులు సీజ్ చేసిన లారీ సహా హిటాచీ

రైల్వేకోడూరు, అక్టోబరు 11: పట్టణంలో ఒక సినిమా థియేటర్ వివాదంలో పోలీసులు ఇప్పటికే మూడు కేసులను నమోదు చేశారు. ఈ వివాదంలో రాజకీయ జోక్యం కలగడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నా రు. థియేటర్ స్థలం నాదంటే నాదని స్థానికులు పరస్పరం వాదులాడుకుంటున్నారు. స్థానిక రియల్ ఎస్టే టర్లు కొందరు ఈ వివాదంలో తలదూర్చడం విశేషం. ఈ వివాదంపైనే నెల కిందట ఎర్రస్మగ్లర్ గంగిరెడ్డిని సైతం పోలీసులు విచారిస్తే తనకు సంబంధం లేదని గంగిరెడ్డి పోలీసులకు వివరించారు. ఇందులో కేసుల పై కేసులు నమోదు చేయడం గమనార్హం. తమకు హైకోర్టు ఆదేశాలున్నాయని మరికొందరు భారీయం త్రాలతో థియేటర్ గోడను కూల్చి వేసిందుకు ప్రధా నంగా ముగ్గురు సహా మరికొందరిపై పోలీసులు గురువారం రాత్రి కేసు నమోదు చేశారు. ఇందులో పోలీసుల విధులకు ఆటంకం కల్గించినందుకు మరో కేసు నమోదు చేసి యంత్రాలను సీజ్ చేసినట్లు రైల్వే కోడూరు సీఐ హేమసుందర్‌రావు తెలిపారు. జిల్లా లోనే ఒక వెలుగు వెలిగిన సినిమా థియేటర్ వివాదం వివరాల్లోకెళితే...

ఇద్దరు సోదరులు ఎకరాస్థలాన్ని ఏళ్ల కిందట రూ. 1లక్షకు కొనుగోలు చేశారు. సిమెంటు ధర బస్తా రూ.20 ఉన్న సమయంలో సినిమా థియేటర్‌ను నిర్మించారు. నిర్మాణ కార్మికులకు తక్కువ కూలీ ఉండ డం, పెద్దగా కూలీలు లేకున్నా థియేటర్ నిర్మాణాన్ని త్వరగానే పూర్తి చేశారు. అప్పట్లో రిలీజ్ సినిమా వేస్తే థియేటర్ యజమానే స్వయంగా బటన్ ఆన్ చేస్తే సినిమా ప్రదర్శన ప్రాంభించేవారు. థియేటర్ ఆవరణలో ఆట విడుపు కోసం సోదరులు టెన్నిస్ కోర్టు కూడా ఏర్పాటు చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో పోటాపోటీగా కొత్త సినిమాలను విడుదల చేస్తూ భా రీగా ఆటలను ప్రదర్శించి సినిమా థియేటర్ ఒక వెలుగు వెలిగింది. ఇంత పేరున్న సినిమా థియేటర్ రానురాను కుంగిపోయి సినిమాలు ప్రదర్శించడం కష్ట మైంది. ఒక్కసారిగా సినిమా థియేటర్ యజమాను లు కుప్పకూలిపోయి థియేటర్‌ను లీజుకు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. తర్వాత థియేటర్‌ను అమ్మకానికి పెట్టడంతో పలువురి చేతులు మారింది. ప్రస్తుతం యజమానుల ఇంట్లోనే వివాదం తలెత్తింది. మొదటి యజమానులు అనారోగ్యంతో మృతి చెందారు. ఎదిగి వచ్చిన పిల్లలకు ఏమీ మిగలలేదు. థియేటర్‌ను అమ్మి న వారు కొన్న వారి మధ్య నేటికీ కోర్టులో వివాదం జరుగుతూనే ఉంది. ఇదిలా ఉండగా ఈ వివాదంలోకి కొత్త వారు ప్రవేశించడం, రాజకీయ జోక్యంతో వివాదం ముదిరిపాకా న పడింది. కాగా ఉమ్మడి కడప జిల్లా కు చెందిన ఒక రాజకీయ నేత సైతం తలదూర్చడంతో తారా స్థాయికి చేరింది. తమకు పవర్ ఆఫ్ పట్టా ఉందని జిల్లా స్థాయి రాజకీయ నాయకుడు ఇటీవల థియేటర్ పక్క నే ఉన్న గోడలను కూల్చి భూమి పూజ కూడా చేశా రు. విషయాన్ని చంద్ర అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యా దు చేయడంతో నలుగురిపై కేసు నమోదు చేయగా రైల్వేకోడూరు పోలీసులపై వత్తిడి పెరిగింది. తమకు హైకోర్టు ఆదేశాలున్నాయని మరికొందరు భారీ యం త్రాలతో థియేటర్ గోడను కూల్చినందుకు ప్రధానంగా ముగ్గురు సహా మరికొందరిపై గురువారం రాత్రి పోలీ సులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా పోలీసు ల విధులకు ఆటంకం కల్గించినందుకు మరో కేసు న మోదు చేసి యంత్రాలను సీజ్ చేసినట్లు రైల్వేకోడూ రు సీఐ హేమసుందర్‌రావు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోనే కాకుండా స్థానిక నేతలు కూడా సినిమా థియేటర్ వ్యవహారంలోకి ప్రవేశించి స్థానికులపై కేసు లు



పోలీసులు సీజ్ చేసిన ఎక్స్‌కవేటర్

పెట్టిస్తున్నారని ఆరోపణలున్నాయి. థియేటర్ మే ము కొన్నామంటే మరో వర్గం మేము కొన్నామని వాదిస్తున్నారు. దీంతో అసలు విషయం అంతు చిక్క కుండా ఉండడం, అసలు యజమానులు ప్రత్యక్షంగా రాకపోవడం, కొసరు వాళ్లే రావడం కొసమెరుపు.

సీఐ ఏమంటున్నారంటే

సినిమా థియేటర్ వివాదంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించకుండా చేస్తున్నామని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తున్నామని సీఐ హేమసుందర్ రావు తెలిపారు. నెల కిందట కొందరు థియేటర్ స్థలంలో గోడలు పడగొట్టారని నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. గురువారం థియేటర్ ప్రహరీని కూల్చివేయడంతో మళ్లీ ముగ్గురు మరి కొందరిపై కేసు నమోదు చేశామని తెలిపారు. గోడలు కూల్చిన యంత్రాలను సీజ్ చేశామని తెలిపారు. వివాదాస్పద థియేటర్ వద్ద పోలీసుల విధులకు ఆటంకం కల్గించినందుకు మరి కొందరిపై కేసు నమోదు చేశామని వివరించారు.

పోలీసుల అత్యుత్సాహం

సినిమా థియేటర్ వివాదంలో పోలీసులు అత్యుత్సా హం చూపిస్తున్నారంటూ థియేటర్ స్థలాన్ని కొనుగోలు చేశామని చెప్పుకుంటున్న వ్యక్తులు చెబుతున్నారు. సివిల్ వ్యవహారంలో పోలీసులు జోక్యం చేసుకూడద ని హైకోర్టు నుంచి ఉత్తర్వులున్నా పోలీసులు జోక్యం ఎందుకు చూపిస్తున్నారని ఇటీవల కొనుగోలు చేసిన వారు ప్రశ్నిస్తున్నారు. సినిమా హాలు వివాదంపై జిల్లా స్థాయి అధికారి వత్తిడి ఉందని అందుకే పోలీ సులు వరుస కేసులు నమోదు చేస్తున్నారని ఆరో పిస్తున్నారు. ఫిర్యాది దారుడు ఊర్లో లేకున్నా వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీసులు పరుగులు తీసి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. పోలీ సులు సినిమాహాలు వివాదంలో తలదూర్చి ఉదయం నుంచి రాత్రి వరకు విచారణ పేరుతో కూర్చోబెట్టడం ఎంత వరకు సబబని వారు ప్రశ్నిస్తున్నారు. కొనుగో లు దారుడి దగ్గర అసలు డ్యాక్యుమెంట్లు ఉన్నాయని ఫిర్యాది దారుడు చెబుతున్నాడని పోలీసులు అంటు న్నారు. కానీ అసలు సినిమా థియేటర్ యజమాను లు ఎవరన్నది అంతుచిక్కని రహస్యంగా మారింది.

యువకుడి ఆత్మహత్య

రైల్వేకోడూరు(రూరల్) అక్టోబరు 11: అనంతరాజుపేట పంచాయతీ వడ్డిపల్లి లో ఆవులకుంట సురేంద్ర(21) ఉరివేసు కుని మృతి చెందాడు. పోలీసులు తెలిపి న వివరాల మేరకు మృతుడు తల్లి కుటుంబ కలహాలతో ఇంటి నుంచి వెళ్లి పోవడంతో మనస్థాపం చెంది గురువా రం రాత్రి ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తండ్రి కువైట్‌లో ఉన్నాడు. ఈ మేరకు మృతుడు తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

పోరుమామిళ్ల, అక్టోబరు 11: వ్యక్తిగత కారణాలతో శంఖవరం రమేశ్ (30) విష రసాయనం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కొండారెడ్డి కథనం మేరకు వివరాలిలా.. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ శ్రీరామ్ నగర్‌కాలనీ వాసి రమేశ్ గురువారం రాత్రి ఇంటి ముందు విష రసాయనం తాగి మృతి చెందాడన్నారు. మృతుని తండ్రి శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించారు.

అవుకు నుంచి గండికోటకు కృష్ణాజలాలు నిలుపుదల

కొండాపురం,అక్టోబరు 11: అవుకు రిజర్వాయిర్ నుంచి జీఎన్ఎస్ఎస్ కాల్వ ద్వారా గండికోట ప్రాజెక్టుకు వచ్చే కృష్ణాజలాలు బంద్ అయినట్లు డీఈ ఉమామ హేశ్వర్లు తెలిపారు. దీంతో గండికోటకు ఇన్‌ఫ్లో లేకపోవడంతో మైలవరం జ లాశయానికి కూడా నీటిని నిలుపుదల చేసినట్లు డీఈ తెలిపారు. సీబీఆర్‌కు 1000 క్యూసెక్కులు, వామికొండ, సర్వరాయసాగర్‌కు 100 క్యూసెక్కుల చొప్పున గండికోట ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తున్నారు.

అత్తపై అల్లుడి దాడి - కేసు నమోదు

అట్లూరు, అక్టోబరు 11: కోనరాచపల్లె వాసి రమణారెడ్డి తన అత్త మాచుపల్లె రామసుబ్బమ్మపై బుధవారం రాత్రి రాళ్లతో దాడి చేశాడు. కారులో కూర్చుని ఉన్న అత్తపై దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టి ఆమె తలకు తీవ్ర గాయాలు చేశాడు. ఎస్ఐ వివరాల మేరకు రామసుబ్బమ్మ అల్లుడు తన కూతురు సర శమ్మను రూ.2లక్షలు డబ్బు తీసుకురమ్మని వేధిస్తుండడంతో కూతురును ఇంటికి తీసుకెళ్లమని బుధవారం రాత్రి కోనరాచపల్లెకు వచ్చింది. దీంతో తన భార్యను పంపనంటూ అల్లుడు అత్తపై దాడి చేయడంతో రమణారెడ్డి, అతని తమ్ముడు రాజమోహన్‌రెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డిపై రామసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామక్రిష్ణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిషాసురమర్దినీ.. దుష్టసంహారినీ

కడప (కల్చరల్), అక్టోబరు 11: శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు పలు అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. కుటుంబ సమేతంగా పెద్దలు, పిల్లలు, అమ్మవారిని దర్శించుకున్నారు.

సిద్ధిదాత్రిదేవిగా కడప విజయదుర్గాదేవి దర్శనం

కడప విజయదుర్గాదేవి 9వ రోజున సిద్ధిదాత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు దుర్గాష్టమి, మహార్నవమి సందర్భంగా నేడు తెల్లవారుజామున 4గంటలకు పుణ్యనదీ జలాలతో నిండిన 81 విశేష కళాశాలతో విశేస అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మను చక్కగా అలంకరించి షోడపచారాలతో పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో చండీహోమం, శ్రీచక్రమండనంలో శ్రీచక్రార్చనలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం విశేష పూజల్లో భాగంగా సాయంత్రం 4.30కు కనకాభిషేకం (ధనలక్ష్మి పూజ) ఉభయదారులచే నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు అమ్మసిద్ధిదాత్రిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటలకు ఆలయ ప్రదక్షిణ నిర్వహించారని ఆలయ వ్యవస్థాపకుడు సుధామల్లికార్జునరావు, నిర్వాహకులు సుధా దుర్గాప్రసాద్ తెలిపారు.



కడప: బాలాజీ ఆలయంలో వనదుర్గాదేవి అలంకారం



అమ్మవారి దర్శనం కోసం కడప అమ్మవారిశాలలో బారులు తీరిన భక్తులు



కడప భద్రావతి భావనారుషి ఆలయంలో ..



విజయదుర్గ ఆలయంలో సుమంగళి పూజ చేస్తున్న భక్తులు



కడప: యర్రముక్కపల్లె చౌడేశ్వరీదేవి ఆలయంలో మహిషాసుర మర్దినిగా...



వేంపల్లె అమ్మవారిశాలలో పూజలందుకుంటున్న కన్యకాపరమేరి



భద్రావతి భావనారుషి ఆలయంలో అష్టలక్ష్మీదేవిగా...



నబీకోట ఆలయంలో...



కడప: రాజరాజేశ్వరీదేవి ఆలయంలో మీనాక్షీదేవి అలంకారం



పులివెందులలో ధనలక్ష్మీదేవిగా దర్శనమిస్తున్న అంకాళమ్మ తల్లి



చెన్నూరులో మహాలక్ష్మిదేవిగా చౌడేశ్వరి అమ్మవారు



కమలాపురం: అమ్మవారిశాలలో మహాలక్ష్మి అలంకారంలో...



చింతకొమ్మదిన్నెలో మహిషాసుర మర్దినిగా అంగమ్మ తల్లి





కడప- బెంగళూరు రైల్వేలైన్ పూర్తి చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యుడు బహిరంగ లేఖ

రాయచోటిటౌన్, అక్టోబరు11:కడప- రాయచోటి-మదనపల్లె-బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వేలైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయచోటి మండల లీగల్ సర్వీసె స్ అథారిటీ కమిటీ మాజీ సభ్యుడు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బహిరంగ లేఖ రాశారు. బెంగుళూరు రైలు మార్గంపై విడుదల చేసిన బహిరంగ లేఖ సారాం శంలోకెళితే.... రాయలసీమ రైతులు, వినియోగదారులు, అన్ని వర్గాల ప్రజల సమ గ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వేబడ్జెట్‌లో కడప- రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు బ్రాడ్‌గేజ్ రైలు మార్గం మంజూరైంది. 255.40 కిలోమీటర్ల రైలు మార్గంలో 205 కిలోమీటర్లు దూరం కర్నాటక రాష్ట్రంలో ఉంది. ఈ ప్రాజెక్టుకు 50 శాతం నిధులు కేంద్రం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో మంజూరైంది. ఈ క్రమంలో 2008-09 అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రూ.3038 కోట్లతో 2010 సెప్టెంబరులో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారు. నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలని నిబంధనలున్నాయి. మొదటి దశలో కడప నుంచి పెండ్లిమర్రి వరకు, రెండో దశలో పెండ్లిమర్రి నుంచి లక్కిరెడ్డిపల్లె వరకు, మూడో దశలో రాయచోటి నుంచి వాల్మీకిపురం-వాయల్పాడు-మదనపల్లె సరిహద్దు ముల్‌బాగల్ వరకు, నాల్గవ దశలో కర్నాట కలోని ముల్‌బాగల్ నుంచి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యేలా రూపొందించారు. ఇందులో కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల దూరం పని పూర్తి అయ్యింది. ఇప్పటి వరకు ఆ రైల్వే ప్రాజెక్టు కోసం కేవలం రూ.351 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వైసీపీ ప్రభుత్వం డబ్బు చెల్లించకపోగా ఈ రైల్వేలైన్ వద్దని, దానికి బదులు ముద్దనూరు-పులివెందుల, ముది గుబ్బ నూతన రైల్వేలైన్ మంజూరు చే యమని 2021 జూలై 17న కేంద్రానికి లేఖ రాసింది. కడప- బెంగుళూరు రైల్వేలైన్‌పై వైసీపీ ప్రభుత్వం ప్రగతి నిరోధక చర్య చేపడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయానికి గండికొట్టింది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రైల్వే ప్రాజెక్టును మంజూరు చేయమని కోరకుండా ఇప్పటికే మంజూరైన రూ.351 కోట్లు ఖర్చు చేసి 21.80 కిలోమీటర్లు పూర్తి చేసిన కడప- పెండ్లిమర్రి-లక్కిరెడ్డిపల్లె- రాయచోటి, మద నపల్లె- బెంగుళూరు రైల్వే ప్రాజెక్టును వద్దని లేఖ రాయడం చారిత్రక తప్పిదమని పేర్కొన్నారు.





పద్మావతి అమ్మవారికి బంగారు కన్నులు, వెండి కవచం సమర్పణ

చెన్నూరు, అక్టోబరు 11: ప్రసన్న వేంకటేశ్వరాలయంలో కొలువైన పద్మావతిదేవి (మహాలక్ష్మి)కి చల్లా సుబ్బారెడ్డి, యశోదమ్మ కుమారులు చల్లా శ్రీహరిరెడ్డి, ఆయన సతీమణి శ్రీలక్ష్మి, చల్లా చంద్రశేఖర్‌రెడ్డి రాధిక కుటుంబీకులు 12.6 గ్రాములు బంగారు కన్నులు, రెండున్నర కిలోల వెండి కవచం సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పి.వీరారెడ్డి, పురోహితులకు శుక్రవారం ఆలయ ప్రాంగణలో వీటిని అందించారు. వీటిని ముఖ్యమైన పర్వదినాలు, గురు, శుక్రవారాల్లో అమ్మవారికి అలంకరించాలని ఆలయ కమిటీని చల్లా కుటుంబీకులు కోరారు. పవిత్రమైన దసరా ఉత్సవాల్లో మహర్నవమి రోజు అమ్మవారికి తాము సమర్పిస్తామని అనుకున్న విధంగా బంగారు కళ్ళు, వెండికవచం సమర్పించామన్నారు. ఆలయ కమిటీ దాతలకు ప్రసాదాలు, వస్త్రాలు సవర్పించారు.



పద్మావతిదేవి అమ్మవారికి బంగారు కళ్లు వెండికవచాన్ని సమర్పిస్తున్న చల్లా కుటుంబీకులు



కువైత్ నుంచి స్వగ్రామానికి నాగేంద్ర మృతదేహం

● ఎట్టకేలకు 40 రోజుల తర్వాత తరలింపు

సికెదిన్నె, అక్టోబరు 11: కువైత్‌లో మృతి చెందిన కడపజిల్లా వాసి నాగేంద్ర మృతదేహాన్ని ఇండియాకు తరలించేందుకు అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చింతకొమ్మదిన్నె మండలం బుగ్గపల్లె పంచాయతీ బుగ్గలేటి వాసి ఉప్పు నాగేంద్ర జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్లి భార్యాబిడ్డలను పోషించుకుంటున్నాడు. దాదాపు నెల రోజుల కిందట అనుమానాస్పద స్థితిలో నాగేంద్ర మృతి చెందాడు. అయితే అతని మృతదేహాన్ని పంపించేందుకు అక్కడి నిబంధనల ప్రకారం అన్నీ పూర్తి చేసిన తర్వాతే మృతదేహాన్ని పంపిస్తామని సేఠ్ తెలపడంతో తరలింపు పక్రియ నిలిచిపోయింది. చిట్టచివరకు ఊపిరి ఆడక చనిపోయినట్లు అక్కడి ప్రభుత్వం నిర్ధారించడంతో మృతదేహాన్ని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

● **నేడు కడపకు రాక:** మృతిచెందిన నాగేంద్ర మృతదేహం శనివారం కడపకు చేరుతుందని వారి బంధువులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వారి జీవనానికి ప్రభుత్వం సహకరించాలని కుటుంబీకులు కోరుతున్నారు. మృతదేహం తరలింపులో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, కడప కలెక్టర్, ఎస్పీల సహకారం ఎంతో ఉందని కుటుంబీకులు తెలిపారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.

బషీరున్నీసా మృతి

కడప (సెవెన్‌రోడ్స్), అక్టోబరు 11: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు సి.బషీరున్నీసా శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. బషీరున్నీసా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలిగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, జాతీయ సమితి సభ్యురాలుగా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా పీడిత వర్గం కోసం, పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆమె మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఓబులేసు, జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

కేసు నమోదు చేయండి

● పోలీసుస్టేషన్ ఎదుట ముస్లింల ఆందోళన

కడప (క్రైం), అక్టోబరు 11 :ఉత్తరప్రదేశ్‌లో ఓ వ్యక్తి మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయడంపై ముస్లింలు కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని నినాదాలు చేశారు. దీంతో కడప ఇన్‌చార్జ్ డీఎస్పీ రమాకాంత్, వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ముస్లిం పెద్దలతో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో ఆందోళన విరమించారు.

సబ్సిడీ విత్తన శనగలు ఇవ్వకపోతే ఆందోళన

● ఏపీ రైతు సంఘం డిమాండ్

కడప (సెవెన్‌రోడ్స్), అక్టోబరు 11: సబ్సిడీ విత్తన శనగలు సకాలంలో ఇవ్వకపోతే ఆందోళన తప్పదని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు విత్తన శనగల రశీదులను శుక్రవారం వల్లూరు మండల కేంద్రంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అష్టకష్టాలు పడి డబ్బు సమకూర్చుకుని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని వారంరోజులు అవుతున్నా సబ్సిడీ శనగలు ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదన్నారు. కమలాపురం, ఎర్రగుంట్ల ప్రాంతాల్లో వర్షాలు పడి భూములు పదునయ్యాయని, విత్తనాలు ఆలస్యం అయితే పదను ఆరిపోతుందన్నారు. ఇప్పటికైనా సకాలంలో అందించాలన్నారు.

ఆత్మహత్య కేసులో భర్త, అత్తకు రిమాండ్

చక్రాయపేట, అక్టోబరు 11: ఆత్మహత్యకు పాల్పడిన యువతి కేసులో భర్త ప్రశాంత్, అత్త నాగలక్ష్మికి కోర్టు రిమాండ్ విధించినట్లు ఆర్కేవ్యాలీ సీఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. అద్దాలమర్రి వాసి తోళ్లపల్లె గంగా సుమతి ఈనెల 7న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు గంగాసుమతి భర్త ప్రశాంత్, అతని తల్లి నాగలక్ష్మిని అరెస్టు చేసినట్లు ఆర్కేవ్యాలీ సీఐ తెలిపారు. వీరిని సత్యసాయి జిల్లా తలుపుల బస్టాప్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.



అరెస్టును చూపుతున్న సీఐ భాస్కర్ రెడ్డి

















ఇసుక రవాణాపై చర్యలు

ప్రొద్దుటూరు అక్టోబరు 11: ప్రొద్దుటూరు ఫారెస్టు భూముల్లో ఇసుకను ఎడ్ల బండ్లలో అక్రమంగా రవాణా చేయడంపై ఫారెస్టు అధికారులు చర్యలకు దిగారు. శుక్రవారం ఫారెస్టు భూముల నుంచి ఇసుక రవాణా చేస్తున్న 12 ఎడ్లబండ్లను ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ హేమాంజలి, డీఆర్ఓ లక్ష్మీకుమారి పట్టుకున్నారు. బండ్ల యజమానులకు రూ.30 వేలు జరిమానా విధించారు. మళ్లీపట్టుపడితే జరిమానా విధిస్తూ బండ్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు.













రేపు దూదేకుల ఆత్మీయ సమ్మేళనం

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 11: దూదేకుల ఆత్మయ సమ్మేళనం స్థానిక గౌతమి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహిస్తున్నటు నూర్‌బాష దూదేకుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పగిడాల సిద్దయ్య తెలిపారు. శుక్రవారం ప్రతాప్ రెసిడెన్సిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దూదేకుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దూదేకుల సామాజిక వర్గం ఉన్నత ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులను ఒకే వేదికపైకి తెచ్చి ఘనంగా సత్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాష దూదేకుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగూర్, ప్రధాన కార్యదర్శి బి.బాజి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మం, రాష్ట్ర కార్యదర్శులు కన్నయ్య, నాగూర్‌వలి, రిటైర్డు డీఎస్పీ మహబూబ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చించివేతపై పోలీసులకు ఫిర్యాదు

ఎర్రగుంట్ల, అక్టోబరు 11: ఎర్రగుంట్ల నడిపూరు రామాలయం వద్ద బీజేపీ నాయకుడు కత్తిప్రతాప్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పార్వతమ్మలు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్‌రెడ్డిలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. దీంతో ఆగ్రహించిన ప్రతాప్‌రెడ్డి పోలీసులకు, కమిషనర్‌కు, ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. మొదటిసారిగా నడిపూరులో ఫ్లెక్సీలు చించివేసిన సంఘటన చోటుచేసు కోవడంతో తీవ్రంగా పరిగణిస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 11 : మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయతీ జి.కొత్తపల్లె గ్రామ సమీపాన సగిలేరు ఒడ్డున వలసిన కోడూరు దుర్గాంబదేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ తెలిపారు. కాగా శుక్రవారం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వంటశాల నిర్మాణానికి దాతలు దేవినేని రమణరెడ్డి, గోనె గుర్విరెడ్డి, కొండాపోలిరెడ్డి కలిసి అర్ధఎకరాపైన స్థలాన్ని ఉచితంగా అమ్మవారికి అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో న్యాకేటగిరి ఎద్దులకు బండలాగుడు పోటీలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , ఎల్లటూరు సాంబశివారెడ్డి, మిల్లు శ్రీను, మేకల సుధాకర్, ముడుమాల పోలిరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, శివాయాదవ్, చిలమల నారాయణ, చిలమల నాగయ్య, సన్నపోరి శ్రీను, నరసింహగౌడ్, బోలా శ్రీను, డొల్లు చెన్నయ్య, గోడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

అట్లూరు, అక్టోబరు 11: కామసముద్రం ఎస్టీకాలనీకి చెందిన కాసల చంద్రప్రియ కనిపించకుండా పోయిందని అట్లూరు పోలీసుస్టేషన్ కేసు నమోదైంది. తల్లి జయమ్మ ఫిర్యాదు చేసిన వివరాల్లోకెళితే... కాసల నాగరాజు - జయమ్మ కుమార్తె కాసల చంద్రప్రియ గురువారం రాత్రి 11గంటలకు కనిపించకుండా పోయిందని తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

పోరుమామిళ్ల, అక్టోబరు 11: వ్యక్తిగత కారణాలతో శంఖవరం రమేశ్ (30) విష రసాయనం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కొండారెడ్డి కథనం మేరకు వివరాలిలా.. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ శ్రీరామ్‌నగర్‌కాలనీ వాసి రమేశ్ గురువారం రాత్రి ఇంటి ముందు విష రసాయనం తాగి మృతి చెందాడన్నారు. మృతుని తండ్రి శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహానికి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించారు కుమారుడి మరణం తెలిసిన వెంటనే శ్రీరాములు కుప్పకూలిపోయాడు.

అవుకు నుంచి గండికోటకు కృష్ణాజలాలు నిలుపుదల

కొండాపురం,అక్టోబరు 11: అవుకు రిజర్వాయిర్ నుంచి జీఎన్ఎస్ఎస్ కాల్వ ద్వారా గండికోట ప్రాజెక్టుకు వచ్చే కృష్ణాజలాలు బంద్ అయినట్లు డీఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. దీంతో గండికోటకు ఇన్‌ఫ్లో లేకపోవడంతో మైలవరం జలాశయానికి కూడా నీటిని నిలుపుదల చేసినట్లు డీఈ తెలిపారు. సీబీఆర్‌కు 1000 క్యూసెక్కులు, వామికొండ, సర్వరాయసాగర్‌కు 100 క్యూసెక్కుల చొప్పున గండికోట ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తున్నారు. కాగా ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 26.4 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

అగ్రిసెట్‌లో సుభాష్‌కు ప్రథమ స్థానం



మైదుకూరు రూరల్ (దువ్వూరు) అక్టోబరు 11: ఏకోపల్లెకు చెందిన పంగా రామ వెంకట సుభాష్ అగ్రిసెట్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆయన తండ్రి పంగా సుబ్బరాయుడు తెలిపారు. సుభాష్ డిప్లమా అనంతరం ఉన్నత చదువుకు కోసం కడపలో అగ్రిసెట్ కోచింగ్ తీసుకుని పరీక్ష రాయగా శుక్రవారం ఫలితాల్లో మొదటి స్థానం వచ్చినట్లు తెలిపారు.

టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



మృతి చెందిన తిరుమల్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

మైలవరం, అక్టోబరు 11: మండల పరిధిలోని నక్కవానిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మార్తల తిరుమల్‌రెడ్డి (60) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. తిరుమల్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ లక్షుమయ్యాయాదవ్, మండల సీనియర్ నాయకులు కోమెర్ల మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బాలకొండయ్య, కుమార్, కర్నాటి రామాంజనేయరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుమంత్, గోపాల్, రామయ్య తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు.కాగా తిరుమల్‌రెడ్డి కి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.
















కొండాపురం.. దత్తాపురం గ్రామంలో మహిషాసురమర్దిని అలంకారంలో పెద్దమ్మతల్లి
మైదుకూరులో మాధవరాయస్వామి ఆలయంలో మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు




ఎర్రగుంట్ల... చౌడేశ్వరీదేవికి ధనలక్ష్మీ దేవి అలంకారం. జమ్మలమడుగులో అన్నపూర్ణాదేవి అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి

జయ జయహే మహిషాసురమర్దిని

కొండాపురం, అక్టోబరు 11: మండలంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా దత్తాపురం పెద్దమ్మగుడిలో శుక్రవారం శ్రీ మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మైదుకూరు రూరల్..: మైదుకూరులో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం శ్రీలక్ష్మీమాధవ రాయస్వామి ఆలయంలో మహిషా సురమర్దినీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.దసర పండుగ తొమ్మిదవ రోజు కావడంతో భక్తులు విరివిగా పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మండల కేంద్రంలోని అమ్మవారిశాలలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం శ్రీ గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే ఈశ్వరీ దేవి మఠంలో అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఎర్రగుంట్ల..: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వాసవాంబ, ఏరువాకగంగమ్మ అమ్మవారు గాయత్రీదేవీ అలంకారంలో భక్తులను కరుణిం చారు. చౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. చిలమకూరు వేంకటేశ్వరాల యం, పెద్దనపాడు శివాలయం, పార్వతీదేవి ఆలయం, పోట్లదుర్తి పెన్నాతీరంలోని సంతోషిమాత-కనకదుర్గ అమ్మవారిశాల్లో అమ్మవార్లకు విశేష అలంకారాలు చేశారు.

నేడు శమీ దర్శనం..: ఎర్రగుంట్లలోని అమ్మవారిశాల, ఏరువాకగంగమ్మ ఆలయాల్లో సాయంత్రం అమ్మవారి శమీ దర్శనం నిర్వహించనున్నారు. పల్లకీలో అమ్మవారిని స్థానిక మార్కెట్‌లోని శమీవృక్షం వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు పట్టణంలో శుక్రవారం దసరా శరన్నవరాత్రులలో భాగంగా భద్రావతి భావన్నారుషి దేవస్థానం నుంచి పద్మశాలీయుల మహిళలు పట్టణంలో బిందెసేవ, కలశాల ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఓంకారేశ్వరస్వామి ఆలయం వద్ద నుంచి సంజాములమోటు, పలగాడివీధి, పాత బస్టాండు, గంగమ్మ దేవాలయం నుంచి ఆలయం వద్దకు వెళ్లి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శిలివేరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చింతలపల్లి రుద్రమహేష్, మహిళలు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. కన్యతీర్థంలోని బాలత్రిపురసుందరీదేవి మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. నాగులకట్ట చౌడేశ్వరీదేవి అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. కన్నెలూరులోని చౌడేశ్వరీ దేవాలయం, గంగమ్మ ఆలయం, బురుజు ఆంజనేయస్వామి ఆలయం, ముద్దనూరు రోడ్డులోని సాయిబాబా ఆలయంలో రాజరాజేశ్వరీదేవి అమ్మవారికి భక్తులు పూజలు చేశారు.

బద్వేలుటౌన్..: దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిశాలలో శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారం, కోదండరామస్వామి ఆలయంలో జగన్మోహిణీ అవతారం, మహాలక్ష్మీదేవి ఆలయంలో విజయలక్ష్మీదేవి అలంకారం, వీరభద్రస్వామి ఆలయం, దుర్గమ్మగుడిలో అమ్మవారు భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చారు. అనంతరం ఆలయకమిటీవారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ సుధ అమ్మవారిశాలలోని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ముద్దనూరు..: స్థానిక శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం దసరా శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.తొమ్మిదోరోజు గజలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పోరుమామిళ్ల..: దసరా నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకుని పోరుమామిళ్లలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి బాలా త్రిపుర సుందరీదేవి అలంకారాన్ని చేశారు. ఈసందర్భంగా భక్తులు ఆర్యవైశ్యులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఖాజీపేట..: కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బద్వేలు.. అమ్మవారిశాలలో రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



ముద్దనూరు.. గజలక్ష్మీదేవి అలంకారంలో వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు



జమ్మలమడుగులో పద్మశాలీ సంఘం మహిళలు బిందెసేవ, కలశ పూజ ఊరేగింపు



ఖాజీపేట, ప్రొద్దుటూరులో గాయత్రీదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు, ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో ఎంపీ సీఎం రమేశ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న ఆర్యవైశ్య సభ నిర్వాహకులు

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa

Dispute No. DRK/CF No.143/2023

Between

M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant

Vs

P. Veera Venkata Ramana Kumar and Others ... Opponents

Opponent No. OP1, OP2, OP4కు నోటీసు

Opponent No.1 :- Mr. Peerusomula Veera Venkata Ramana Kumar S/o Peerusomala Rama Subbaiah, aged about 43years, is working as School Assistant (English), Z.P.H. School, Kandimallayapalli, Bramhamgari Matam, Y.S.R. District and is Residing at H.No. 3/23, Onipenta, Mydukuru, Y.S.R. District, Andhra Pradesh.

Opponent No.2 :- Mr. Nallabothula Jayaramulu S/o Nallabothula Ramaiah, aged about 40 years, is working as School Assistant, Biological Science, Z.P.H. School, Kandimallayapalli, Bramhamgari Matam, YSR District and is Residing at H.No. 12/159-02, Raghavendra Nagar, Porumamilla, YSR District, Andhra Pradesh.

Opponent No.4 :- Mr. Reddi Obuleswar S/o Reddy Ramudu, aged about 47years, is working as School Assistant (Hindi), Z.P.H. School, Lekkalavaripalli, Mydukur, YSR District and is Residing at H.No. 3/134, Bhakarapuram, Khajipet-516203, YSR District, Andhra Pradesh.

డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తం **రూ.16,91,586/-లు** రాబట్టుకొనుటకుగాను మీపై దాఖలు చేసిన డిస్‌ప్యూట్ అపోనెంటు **OP1, OP2, OP4** అయిన మీరు **6/11/2024వ** తేదిన హాజర గుటకుగాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

(By order of)

The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator.
Dist. Registrar and Stamps Department,
Near Budda Township, Kadapa

నేడు అమ్మవారి శమీ దర్శనం

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 11:దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారికి శమీ దర్శనం చేయించడానికి ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దసరా వేడుకలలో శమీదర్శనం, వాసవీ మాత తొట్టి మెరువణిని లక్షలాది మంది భక్తులు తిలకిస్తారు. శనివారం మధ్యాహ్నం నుంచి అమ్మవారి శమీ దర్శనం గ్రామోత్సవం ప్రారంభం అవుతుంది. కొర్రపాడు రోడ్డులోని వాసవీ శమీ దర్శనం మండపంలో అమ్మవారికి శమీ దర్శనం చేయించనున్నారు. అమ్మవారిశాల, చెన్నకేశవస్వామి ఆలయం, శివాలయం, రాజరాజేశ్వరీదేవి ఆలయం, చౌడేశ్వరీదేవి ఆలయం తదితర ఆలయాల నిర్వాహకులు అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి శమీ దర్శనం నిర్వహించనున్నారు. శనివారం అర్ధ రాత్రి 12.40 గంటలకు కర్కాటక లగ్నంలో తొట్టిమెరువణి ప్రారంభం కానుంది.

పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

ప్రొద్దుటూరు అక్టోబరు 11 : విజయదశమి సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టినట్లు ట్రాఫిక్ సీఐ దేవకిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయంనుంచి పట్టణంలోని పుట్టపర్తిసర్కిల్‌నుంచి హౌసింగ్ బోర్డు,పెద్దమ్మ చెట్టు వరకు టూ వీలర్ ఫోర్ వీలర్ త్రీవీలర్ వాహనాలకు అనుమతి లేదని తెలిపారు.అత్యవసరంగా వెళ్లాలనుకునే వారు బైపాస్ నుంచి వెళ్ల వలసి వుంటుందన్నారు. శనివారం పట్టణంలోని ట్రాఫిక్ ఆంక్షలను ప్రజలందరూ పాటించి పోలీసు వారికి సహకరించాలన్నారు.

రైతులందరికీ సాగు తాగునీరందిస్తాం

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



మున్నెల్లి చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బి.కోడూరు, అక్టోబరు 11 : బద్వేలు నియోజకవర్గంలోని రైతులందరికీ సాగునీరు, తాగునీరు అవసరమైన మేర అందిస్తామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శుక్రవారం బికోడూరు మండలంలోని సగిలేరు డ్యాం నుంచి బద్వేలు పెద్దచెరువు వెళ్లే కెనాల్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సగిలేరు డ్యాం నుంచి బికోడూరు మండలంలోని 36 చెరువులతో పాటు బద్వేలు పెద్దచెరువుకు అలాగే పోరుమామిళ్ల చెరువు నుంచి ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు సాగునీరు ఇబ్బంది లేకుండా అవసరం ఉన్న మేర అందిస్తామని ఆమె అన్నారు. అనంతరం సగిలేరు డ్యాం నుంచి బ ద్వేలుచెరువుకు వెళ్లే కాల్వ నుంచి మున్నెల్లి చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకట్రామయ్య, డీఈ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ కొండారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఓ.రమణారెడ్డి, గోడి రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, దుగ్గిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మద్దిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐలో 60 కుటుంబాలు చేరిక

బ్రహ్మంగారిమఠం, అక్టోబరు 11 : మండలంలోని వివిధ గ్రామాల నుంచి సీపీఐలో 60 కుటుంబాలు చేరినట్లు సీపీఐ జిల్లా కార్యద ర్శి గాలిచంద్ర అన్నారు. ఈ సందర్భంగా గాలిచంద్ర మాట్లాడుతూ మండలంలో రాత్రికి రాత్రి వందల ఎకరాలు ఆన్‌లైన్ చేస్తున్నారని రికార్డులు మారుతున్నాయని, కానీ భూమి లేని రైతులకు భూములు ఇవ్వడానికి అధికారులకు సమయం ఉండదని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు వీరశేఖర్, బాదుల్లా, శివరాం, షావలి, భాస్కర్ తదిరులు తెలిపారు.

14 నుంచి పల్లె పండుగ

బి.కోడూరు, అక్టోబరు 11 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారి ఆదేశాల మేరకు ఈ నెల 14వతేదీ నుంచి 20వతేదీ వరకు ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరైన పనులను ప్రారంభిస్తామని ఎంపీడీవో భాస్కర్‌రావు అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు తమ తమ గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులు పాల్గొనాలన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ



అట్లూరు, అక్టోబరు 11 : మండలంలోని క్రాస్ రోడ్డు వద్ద అబ్బిరెడ్డి స్వామి ఆలయంలో శుక్రవారం వేద పండితులచే హోమం నిర్వహించి శుక్రవారం వేద పండితులచే హోమం నిర్వహించి ధ్వజస్తంభ ప్రతిష్ఠను నిర్వహించినట్లు ధర్మకర్త రెడ్డప్పరెడ్డి తెలిపారు. ఆదివారం బండలా గుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి రూ.70వేలు అందజేస్తామన్నారు.

అత్తపై అల్లుడి దాడి - కేసు నమోదు

అట్లూరు, అక్టోబరు 11: కోనరాచపల్లె వాసి రమణారెడ్డి తన అత్త మాచుపల్లె రామసుబ్బమ్మపై బుధవారం రాత్రి రాళ్లతో దాడి చేశాడు. కారులో కూర్చుని ఉన్న అత్తపై దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టి ఆమె తలకు తీవ్ర గాయాలు చేశాడు. ఎస్ఐ వివరాల మేరకు రామసుబ్బమ్మ అల్లుడు తన కూతురు సరళమ్మను రూ.2లక్షలు డబ్బు తీసుకురమ్మని వేధిస్తుండడంతో కూతురును ఇంటికి తీసుకెళ్లమని బుధవారం రాత్రి కోనరాచపల్లెకు వచ్చింది. దీంతో తన భార్యను పంపనంటూ అల్లుడు అత్తపై దాడి చేయడంతో రమణారెడ్డి, అతని తమ్ముడు రాజమోహన్‌రెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డిపై రామసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామక్రిష్ణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.